# అభివృద్ధి చేశా.. అవకాశమివ్వండి

- ప్రజలే నా బలం.. బలగం
- విపక్ష నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- ఆలేరు రోడ్ షోలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు, నవంబర్ 28 : ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, తనను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన ప్రచారం రోడ్ షోలో ఆమె మాట్లాడారు. పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలే తన బలం... బలగమని, వారి దీవెనలే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని



ఆలేరు రోడ్ షోలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పురి శంకరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవీవెంకటేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్లు జూకంటి శ్రీకాంత్, బేతి రాములు, కందుల శ్రీకాంత్, దాసి నాగలక్ష్మి, మూర్తల సునీత, రాయపురం నరసింహులు, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్ గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, ఆడపు బాలస్వామి, సంతోషం, వెంకటేశ్, జూకంటి ఉప్పలయ్య, జూకంటి రవీందర్ పాల్గొన్నారు.



ఆలేరులో బీఆర్‌ఎస్ రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు



యాదగిరిగుట్టలో ప్రచారంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమైతం


- విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలి
- యాదగిరిగుట్టలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రచారం

యాదగిరిగుట్ట, నవంబర్ 28 : కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఆగమైపోతామని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందరరెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 24 గంటల కరెంట్ ఉండదని, ధరణి పోర్టల్ రద్దు చేసి రైతులను అరిగోస పెట్టేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. కారు గుర్తుకు ఓటేసి గొంగిడి సునీతను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 55 ఏళ్లుగా చేయని అభివృద్ధి, ఇప్పుడు చేస్తామంటే ఎవ్వరు నమ్మరన్నారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్‌కు ఓటేస్తారో, 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు వేస్తారో ఆలోచించుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూముల రెగ్యులరైజ్ చేస్తామని తెలిపారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని, సౌభాగ్యలక్ష్మి మహిళలకు అండగా ఉంటుందని, రూ. 400కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కౌన్సిలర్లు గౌలికారు అరుణ, తాళపల్లి నాగరాజు, ఆవుల మమతాసాయియాదవ్, దండెబోయిన అనిల్‌యాదవ్, బీఆర్‌ఎస్ యువజన విభాగం పట్టణాధ్యక్షుడు ముఖ్యర్ల సతీశ్‌యాదవ్, కో ఆప్షన్ సభ్యుడు గోర్ల పద్మ, సయ్యద్ బాబా, నాయకులు కాంటెకార్ పవన్ కుమార్, అంకం నర్సింహ, ముక్యర్ల ఆండాలు, యాదగిరి గౌడ్, బాలయ్య, స్వాతి, బాలయ్య పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే ఆలేరు అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

బొమ్మలరామారం, నవంబర్ 28 : బీఆర్‌ఎస్‌తోనే అలేరు అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. మండలంలోని మైలారంలో సర్పంచ్ వడ్లకొండ అరుణాఆనంద్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు శ్రమిస్తున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు వడ్లకొండ ఆనంద్‌చారి, తిరుపతి, సుర్వి గోవింద్‌గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461


గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

## రాష్ట్రంలో వచ్చేది బీఆర్‌ఎస్సే ప్రభుత్వమే..

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్



మోటకొండూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్

మోటకొండూర్, నవంబర్ 28 : రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్ పాలనే కొనసాగనుందని.. ఎన్నికల్లో గెలిచేది.. నిలిచేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చేసే అసత్య ప్రకటనలను నమ్మొద్దన్నారు. అలోచన చేసి అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉండి రైతులకు 6గంటల కరెంట్‌ను మాత్రమే ఇస్తుందని, అదే కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తే అంధకామేనని చెప్పారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు బురాన్, బీఆర్‌ఎస్ మహిళ అధ్యక్షురాలు బొలగాని నాగమణి, ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మాజీ సెక్రటరీ జనరల్ సిరబోయిన నర్సింహులుయాదవ్, నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఓయూ జేఏసీ చైర్మన్ తొట్ల స్వామియాదవ్

## ఆలేరులో అభివృద్ధి పరుగులు

- ఓయూ జేఏసీ చైర్మన్ తొట్ల స్వామియాదవ్

ఆలేరు, నవంబర్ 28 : ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పరుగులు పెడుతుందని, మూడోసారి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓయూ జేఏసీ చైర్మన్ తొట్ల స్వామియాదవ్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణంలో ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు ఆలేరు నియోజవర్గం ఎలా ఉండేదో.. ఇప్పుడు ఎలా మారిందో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. ప్రతి ఇంటికీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం సెక్రటరీ జనరల్ పరిదె సంతోష్, నాయకులు కరికి శ్రీశైలం, మద్దెల సురేశ్, కరికి శ్రీకాంత్, జవ్వాజి ప్రదీప్, తుంగ ఉపేందర్, మామిడాల మణికంఠ, వస్పురి కార్తీక్ పాల్గొన్నారు.